


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | బుధవారం 01, జులై 2026 | సంపుటి :1 సంచిక : 180 | పేజీలు : 8 , వెల.2.00



## భారత నూతన ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్ సేథ్

భారత సైన్యానికి నూతన అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ ఈరోజు (మంగళవారం) బాధ్యతలు స్వీకరించారు. దేశ 31వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా (జూూూ) ఆయన బాధ్యతలు చేపట్టారు.

వార్త 2లో

# ఆలయ భూ కేటాయింపుల్లో పారదర్శకత



## యాజమాన్య హక్కులు ఆలయాలకే ఉండాలి

## తిరుమల తరహా విధానం అధ్యయనం చేయండి

## అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

స్థలాలు ఎవరికి కేటాయించినప్పటికీ, ఆయా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు మాత్రం ఆలయాలకే ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి, భూ కేటాయింపులపై ఉన్నతాధికారు లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ భూముల పరిరక్షణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు భూమి కేటాయింపు విషయమై స్పందిస్తూ, సదరు ల్యాండ్‌ను ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారమే కేటాయించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే, ఆలయ పరిధిలో వివిధ మతాలకు స్థలాలు ఇచ్చే అంశంపై స్పష్టమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై కూడా నిర్దిష్ట నిబంధనలతో కూడిన ఒక పాలసీని సిద్ధం చేయాలని చెప్పారు. ఈ భూ కేటాయింపుల ప్రక్రియలో దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో అనుసరిస్తున్న నిబంధనలు, విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశర చేశారు. యాదగిరిగుట్టపై భక్తుల వసతి కోసం నిర్మించతలపెట్టిన అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలని పేర్కొన్నారు. కొండపై కాటేజీలు, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం చేపట్టేందుకు ఆసక్తి చూపే దాతలు, సంస్థల వివరాలతో కూడిన జాబితాను తక్షణమే రూపొందించాలని, వీరికి విడతలవారీగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు.



## ప్రధాని మోదీకి ఫోన్ చెయ్.. అమెరికా రాయబారి సర్జియో గోర్‌తో డొనాల్డ్ ట్రంప్..

భారత ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్నేహితుడు అంటూ ప్రపంచ వేదికలపై ఇప్పటికే పలుమార్లు చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా వారి మధ్య ఉన్న స్నేహబంధాన్ని తెలియజేసే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని మయామీలో ఈ ఏడాది ఏప్రిల్ 11న ఖఖీజ 327 ఈవెంట్ జరిగింది.

# దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

### మనం అభివృద్ధి చెందడమే కాదు.. వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి

### గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



విశాఖపట్నం,

దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు.

# కేసీఆర్ రైతు బాంధువుడు.. మీరు ఎప్పటికీ రైతు ద్రోహి

## సీఎంపై కేటీఆర్ విమర్శలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. 30 నెలల పాలలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఏకంగా నాలుగు సార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపించారు.

వార్త 2లో



2



## టీఎంసీకి షాక్.. ఆ కేసుపై అత్యవసర విచారణకు కోల్‌కతా హైకోర్టు నిరాకరణ

# విద్యార్థులకు ఊరట..

## ఫీజువసూళ్లపై హైకోర్టు స్టే కొనసాగింపు

2



ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే జులై 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో గత విచారణ సందర్భంగా జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు అప్పటివరకు కొనసాగుతాయని న్యాయస్థానం స్పష్టం చేసింది.



2

## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు భారీ ఊరట.. ఆ కేసులో నిర్దోషిగా ప్రకటించిన కోర్టు..

# తెలంగాణ మళ్లీ కెసిఆర్ చేతిలో ఉంటేనే సుభిక్షంగా ఉంటుంది

హైదరాబాద్:

సిఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఒక్క హామీ అయినా అమలైందా? అని రుణమాఫీ చేస్తామన్నారు..జరిగిందా? అని ప్రశ్నించారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ బిఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథిగా హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతు ఆశీర్వాద సభ కాదని..రైతు వంచన సభ అని పెట్టుకోవాలని హరీష్ రావు ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల నాటికి మూసీ ప్రాజెక్టు పూర్తి చేస్తానని రేవంత్ రెడ్డి ఒట్టు వేశారని, రేవంత్ రెడ్డి కూడా ఉద్యమం గురించి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగం కంటే ఉద్యమమే ముఖ్యమని శ్రీనివాస్ గౌడ్ పోరాటం చేశారని తెలియజేశారు. తెలంగాణ మళ్లీ మాజీ సిఎం కెసిఆర్ చేతిలో ఉంటేనే సుభిక్షంగా ఉంటుందని, తమ జోష్ చూస్తుంటే బిఆర్ఎస్ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని హరీష్ రావు జోష్యం చెప్పారు.



# భారత నూతన ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్ సేథ్

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భారత సైన్యానికి నూతన అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ ఈరోజు (మంగళవారం) బాధ్యతలు స్వీకరించారు. దేశ 31వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా (జూలూా) ఆయన బాధ్యతలు చేపట్టారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో.. కొత్త ఆర్మీ చీఫ్ కమాండ్ చేపట్టారు. ఆర్మోర్డ్ కార్ప్స్ (ట్యాంక్ రెజిమెంట్) విభాగం నుంచి ఆర్మీ చీఫ్ పదవిని అధిష్ఠించిన 7వ అధికారిగా ధీరజ్ సేథ్ రికార్డు సృష్టించారు. సౌత్ బ్లాక్ లాన్స్‌లో సైనిక సంప్రదాయాల మధ్య అధికారికంగా కొత్త ఆర్మీ చీఫ్ బాధ్యతలు స్వీకరించారు. 1986లో ఆర్మోర్డ్ కార్ప్స్‌లో కమిషన్డ్ అధికారిగా జనరల్ ధీరజ్ సేథ్ ప్రస్థానం ప్రారంభించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక దళానికి కమాండర్‌గా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఆయనకు ఉంది. సైన్యంలో కీలకమైన సదరన్ కమాండ్, సౌత్ వెస్ట్రన్ కమాండ్.. రెండింటికీ ఆర్మీ కమాండర్‌గా ధీరజ్ సేథ్ వ్యవహరించారు. రక్షణ విభాగంలో ప్లానింగ్, కేపబిలిటీ డెవలప్‌మెంట్‌లో విశేష అనుభవం.. సైన్యం ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు.

# ప్రధాని మోదీకి ఫోన్ చెయ్.. అమెరికా రాయబారి సర్జియో గోర్‌తో డొనాల్డ్ ట్రంప్..

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భారత ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్నేహితుడు అంటూ ప్రపంచ వేదికలపై ఇప్పటికే పలుమార్లు చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా వారి మధ్య ఉన్న స్నేహబంధాన్ని తెలియజేసే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని మయామీలో ఈ ఏడాది ఏప్రిల్ 11న ఖఖీజ 327 ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా భారత ప్రధాని మోదీకి ఫోన్ చేయాలని డొనాల్డ్ ట్రంప్ అనుకున్నారట. ఈ విషయాన్ని భారత్‌లోని అమెరికా రాయబారి సర్జియో గోర్ తెలిపారు. ఈ అంశాన్ని అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య లీడర్‌షిప్ సమ్మిట్ వేదికగా గోర్ వెల్లడించారు. 'ఖఖీజ 327 ఈవెంట్ వేదిక వెనుక ఉన్నప్పుడు మోదీకి ఫోన్ చేద్దామని ట్రంప్ నాతో అన్నారు. ఆ సమయంలో భారత్‌లో ఉదయం 6 గంటలని, ఇది తగిన సమయం కాదని సూచించా. అయినా ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. మోదీ మేల్కొనే ఉంటారు, ఆయన కూడా నాలాగే తక్కువగా నిద్రపోతారని అన్నారు. ఆ తర్వాత ట్రంప్ వేదికపైకి వెళ్లాల్సి రావడంతో ఆ కాల్‌ను మరుసటి రోజుకు షెడ్యూల్ చేశారు' అని గోర్ తెలిపారు. ఈ ఘటన అమెరికా-భారత్ సంబంధాల్లో ఉన్న సాన్నిహిత్యాన్ని తెలియజేస్తోందని సర్జియో గోర్ చెప్పుకొచ్చారు. స్నేహం ఉన్నప్పుడు ప్రతి విషయాన్ని షెడ్యూల్ చేయాల్సిన అవసరం ఉండదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అలాగే ట్రంప్‌నకు భారత్‌పై ప్రత్యేక అభిమానం ఉందని, మోదీతో ఆయన సంబంధం ఇతర ప్రపంచ నేతలతో పోలిస్తే భిన్నంగా ఉంటుందన్నారు. కొంతమంది నేతలతో తాము ఫార్మల్‌గా మాత్రమే వ్యవహరిస్తామని, కానీ ప్రధాని మోదీ విషయంలో అలా ఉండదని పేర్కొన్నారు. అలాగే భారత్ పర్యటన జ్ఞాపకాలను ట్రంప్ తరచూ గుర్తు చేసుకుంటారని గోర్ తెలిపారు. ఇక అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం చివరి దశలో ఉందని, కేవలం ఒక శాతం చర్చలు మాత్రమే మిగిలి ఉన్నాయని వెల్లడించారు. కాగా, గోర్ వ్యాఖ్యలు ట్రంప్-మోదీ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని మరోసారి చర్చనీయాంశం చేశాయి.

# టీఎంసీకి షాక్.. ఆ కేసుపై అత్యవసర విచారణకు కోల్‌కతా హైకోర్టు నిరాకరణ

ఇంటర్నెట్ డెస్క్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి కోల్‌కతా హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. పార్టీ బ్యాంక్ ఖాతాల ఫ్రీజింగ్‌ను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలన్న టీఎంసీ విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. టీఎంసీ బ్యాంక్ ఖాతాల నిలిపివేత కారణంగా పార్టీ కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని, తక్షణ విచారణ అవసరమని ఆ పార్టీ తరఫు న్యాయవాదులు న్యాయస్థానాన్ని కోరారు. అయితే ఈ అంశంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి కనిపించడం లేదని పేర్కొంటూ కోల్‌కతా హైకోర్టు వెంటనే విచారణ చేపట్టేందుకు నిరాకరించింది. ఈ కేసును విచారించిన జస్టిస్ అమృతా సిన్హా (ూఎతీఖు ూఆఅష్ఘు) సాధారణ లిస్టింగ్ ప్రక్రియ ప్రకారమే పిటిషన్ విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యల నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు బ్యాంక్ ఖాతాలు స్తంభించిపోయాయి. ఖాతాలు ఫ్రీజ్ చేయడం వల్ల ఆ పార్టీ రోజువారీ కార్యకలాపాలు, ఉద్యోగుల చెల్లింపులు, సంస్థాగత వ్యయాలు, రాజకీయ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన నిధుల వినియోగంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీఎంసీ న్యాయవాదులు వాదించారు. అయితే హైకోర్టు తక్షణ ఉపశమనం ఇవ్వడానికి నిరాకరించడంతో టీఎంసీ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కేసు విచారణకు వచ్చే వరకు ఆ పార్టీ నేతలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా, కోల్‌కతా హైకోర్టు నిర్ణయం నేపథ్యంలో తదుపరి న్యాయపరమైన అవకాశాలను పరిశీలిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం, అవసరమైతే సుప్రీంకోర్టు (ూబజూతీవఎవ జశీబతీ)ను ఆశ్రయించే అంశంపై ఆలోచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారం పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసు రెగ్యులర్ విచారణలో కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌కు భారీ ఊరట.. ఆ కేసులో నిర్దోషిగా ప్రకటించిన కోర్టు..

హైదరాబాద్,

2022 నాటి వివాదాస్పద వ్యాఖ్యల కేసులో గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే టీ రాజాసింగ్‌కు భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కేసును హైదరాబాద్ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాధారాలను నిశితంగా పరిశీలించిన కోర్టు.. రాజాసింగ్‌పై మోపిన ఆరోపణలు ఏవీ సరైనవి కావని నిర్ధారించింది. ఈ నేపథ్యంలోనే రాజాసింగ్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ తుది తీర్పును వెలువరించింది.

కేసు వివరాలు..

2022, ఆగస్టు నెలలో హైదరాబాద్‌లో స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారూఖీ షో నిర్వహించడాన్ని రాజాసింగ్ తీవ్రంగా వ్యతిరేకించారు. మునావర్ షోను నిరసిస్తూ యూట్యూబ్ ద్వారా ఒక వీడియోను విడుదల చేశారు. ఆ వీడియో దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలోనే రాజాసింగ్ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారంటూ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు అందాయి. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయనపై ఐపీసీ సెక్షన్లు 153ూ(ఖ)(ఎ), 295ూ , 504, 505(2), 506 కింద కేసులు నమోదయ్యాయి. 2022 ఆగస్టు 23వ తేదీన పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అయితే, అరెస్ట్ ప్రక్రియలో పోలీసులు సరైన నిబంధనలు పాటించలేదంటూ స్థానిక కోర్టు రిమాండ్‌ను తిరస్కరించింది. ఆయనను వెంటనే విడుదల చేసింది. రాజాసింగ్ విడుదల తర్వాత నగరంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారనే కారణంతో, అప్పటి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు 2022, ఆగస్టు 25వ తేదీన మంగళ్‌హాట్ పోలీసులు రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేశారు. దీంతో రాజాసింగ్ 77 రోజుల పాటు జైలులో ఉన్నారు.

# తెలంగాణను ఇబ్బంది పెట్టాలన్నదే కేంద్రం ఆలోచన

## ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశం

## ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరు

## ఎరువుల సరఫరా (బీజేపీ) బాధ్యత

## మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి




జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని ఆరోపించారు. ఎరువుల సరఫరా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) బాధ్యత అని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం తయారు చేసే ఎరువులతో పాటుగా తెలంగాణలో ఉన్న ఎరువుల ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్రానికి అప్పగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే భారతీయ జనతా పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎరువుల కొరత విషయంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# భూ యాజమాన్య హక్కులు ఆలయాలకే ఉండాలి

## అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలి

## నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు

## కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై ఒక పాలసీని సిద్ధం చేయాలి

## సీఎం రేవంత్ రెడ్డి

యాదగిరిగుట్ట, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి



స్థలాలు ఎవరికి కేటాయించినప్పటికీ, ఆయా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు మాత్రం ఆలయాలకే ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి, భూ కేటాయింపులపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ భూముల పరిరక్షణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు భూమి కేటాయింపు విషయమై స్పందిస్తూ, సదరు ల్యాండ్‌ను ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారమే కేటాయించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే, ఆలయ పరిధిలో వివిధ మతాలకు స్థలాలు ఇచ్చే అంశంపై స్పష్టమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై కూడా నిర్దిష్ట నిబంధనలతో కూడిన ఒక పాలసీని సిద్ధం చేయాలని చెప్పారు. ఈ భూ కేటాయింపుల ప్రక్రియలో దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో అనుసరిస్తున్న నిబంధనలు, విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్టపై భక్తుల వసతి కోసం నిర్మించతలపెట్టిన అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలని పేర్కొన్నారు. కొండపై కాటేజీలు, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం చేపట్టేందుకు ఆసక్తి చూపే దాతలు, సంస్థల వివరాలతో కూడిన జాబితాను తక్షణమే రూపొందించాలని, వీరికి విడతలవారీగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (ూూూ) పద్ధతిలో ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణ పనులు, నాణ్యతపై గతంలో నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, దానిపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదికను తనకు అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు డెడ్‌లైన్ విధించారు

# కేసీఆర్ రైతు బాంధవుడు.. మీరు ఎప్పటికీ రైతు ద్రోహి:

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. 30 నెలల పాలలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఏకంగా నాలుగు సార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపించారు.

కేటీఆర్ పోస్ట్..

'మీ 30 నెలల ముదనష్టపు పాలనలో దాదాపు రూ.30 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా? గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా? కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిన మీ ద్రోహాన్ని రైతులు మరిచిపోతారని అనుకోవడం మీ అవివేకమే. ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ చేసి, చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కునేలకు రాయాలి. అరకొరగా ఒకటి, రెండు ఎకరాలకు వేసినట్టు చేసి చేతులు దులుపుకుంటున్న మీ పాపం మిమ్మల్ని నిరంతరం శాపంలా వెంటాడటం ఖాయం. ఇప్పటికే రూ.50 వేల కోట్లతో చేయాల్సిన రెండులక్షల రుణమాఫీని, చారాణా కూడా చేయకుండా అధికారంలోకి రాగానే అన్నదాత గొంతుకోశావు. 72 సార్లు నీ ఢిల్లీ టూర్లకు, పనికిరాని ఈ పబ్లిక్ మీటింగ్‌లకు పెడుతున్న కోట్ల రూపాయల ఖర్చును ఆదాచేసి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం దక్కేది.

# విద్యార్థులకు ఊరట.. ఫీజువసూళ్లపై హైకోర్టు స్టే కొనసాగింపు

హైదరాబాద్,

ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు (ువశ్రీఖఅష్ఘుఅఖ ఎఅస్త్రష్ఠ జశీబతీ) వచ్చే జులై 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో గత విచారణ సందర్భంగా జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు అప్పటివరకు కొనసాగుతాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. గత విచారణలో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయరాదని పేర్కొంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్-9లోని నాలుగు నిబంధనల అమలుపై తాత్కాలికంగా స్టే విధించింది. హైకోర్టు జారీ చేసిన ఈ మధ్యంతర ఉత్తర్వులు జులై 6వ తేదీ జరిగే తదుపరి విచారణ వరకు అమల్లో ఉంటాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో సంబంధిత విద్యాసంస్థలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొన్న అనిశ్చితికి తాత్కాలిక ఉపశమనం లభించినట్లైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానానికి సంబంధించిన వివిధ అంశాలపై పిటిషనర్లు కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలోని కొన్ని నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జులై 6వ తేదీ జరగనున్న తదుపరి విచారణలో ప్రభుత్వం, పిటిషనర్ల వాదనలను పరిశీలించనుంది. అనంతరం హైకోర్టు మరిన్ని ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. ఈ కేసు తీర్పు రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు, విద్యాసంస్థలపై ప్రభావం చూపే అవకాశముండటంతో ఆసక్తి నెలకొంది.

అరుణ్ సమాచారమ్

# సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసు

## సీఐ నాగరాజు కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,**

గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో సీఐ నాగరాజు కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ కేసుకు సంబంధించి విజయవాడలో ఏజేఎమ్ కోర్టులో రెండు పిటిషన్లపై సోమవారం విచారణ జరిగింది. ఈ కేసులో మరిన్ని వివరాలను సేకరించేందుకు సీఐ నాగరాజును కస్టడీకి కోరుతూ సిట్ అధికారులు పిటిషన్ వేశారు. 12 రోజుల పాటు సీఐను కస్టడీలోకి ఇస్తే పూర్తి స్థాయిలో విచారిస్తామని కోర్టుకు తెలిపారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని సీఐ తరఫున న్యాయవాదిని ఆదేశించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నాగరాజు.. తనకు ఇంటి నుంచి భోజనం తెచ్చుకునేందుకు అనుమతి ఇవ్వాలని, తన ఆరోగ్య కారణాల దృష్ట్యా బయటి ఆహారం పడదంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు.. సీఐ నాగరాజుకు ఇంటి నుంచి భోజనాన్ని తెప్పించుకునేందుకు అనుమతులిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# రాధాగాయత్రి తల్లిదండ్రులకు భరోసా

## కేసు విషయంలో అండగా ఉంటామని హోంమంత్రి హామీ

**విశాఖపట్నం,**

రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని రాధాగాయత్రి తల్లిదండ్రులకు హోం మంత్రి అనిత భరోసా ఇచ్చారు. రాధాగాయత్రీ కుటుంబ సభ్యులు తనను కలిశారని.. ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమని అన్నారు. రాధాగాయత్రి మరణంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారని తెలిపారు.ముస్సోరీలో అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన టెకీ రాధాగాయత్రి తల్లిదండ్రులు సోమవారం హోం మంత్రి అనితను కలిశారు. కూతురి మరణం, అల్లుడు శ్రీచరణ్ ప్రవర్తనపై అనుమానాలను హోం మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని రాధాగాయత్రి తల్లిదండ్రులు సుధాకర్, సత్యవతి కోరారు. ఇప్పటికే అక్కడి పోలీసులతో ఇన్‌ఛార్జి జాయింట్ సీపీ మాట్లాడి కేసుపై వివరాలను తీసుకున్నారని ఈ సందర్భంగా హోం మంత్రి తెలిపారు. ఉత్తరాఖండ్ డీజీపీతో మాట్లాడమని ఏపీ డీజీపీకి చెప్పారన్నారు. రాధాగాయత్రి మృతిపై కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆమె మరణం వెనుకున్న రహస్యం బయటపడాలని.. నిందితుడికి కఠిన శిక్ష పడాలని అన్నారు. రాధాగాయత్రి తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. హోం మంత్రిని కలిసిన అనంతరం రాధాగాయత్రి తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ.. 'మా బాధను హోం మంత్రి అనితతో చెప్పుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హోం మంత్రి భరోసా ఇచ్చారు. హోం మంత్రి భరోసాతో మాకు ధైర్యం కలిగింది. రాధాగాయత్రి మృతి విషయంలో మాకు న్యాయం చేయాలి. శ్రీచరణ్ ఒకచోట ఉండకుండా పరిగెడుతున్నాడు' అంటూ గాయత్రి తల్లిదండ్రులు వెల్లడించారు.

# కోవిడ్ తరవాత పెరిగిన సైబర్ నేరాలు

## మోసపోతున్న వారిలో చదువుకున్నవారే ఎక్కువ

## సైబర్ క్రైమ్ నివారణ్ ఆధునిక టెక్నాలజీ వినియోగం

## సైబర్ క్రైమ్స్ రికవరీ మేళాలో హోంమంత్రి అనిత

**విశాఖపట్నం**

కొవిడ్ తర్వాత సైబర్ నేరాలు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వం సైబర్ క్రైమ్‌పై దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్నామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్‌కు టూల్స్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం సైబర్ క్రైమ్స్ రికవరీ మేళా నిర్వహించారు. ఈ మేళాకు ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత పాల్గొనగా, సీపీ శంఖబ్రాత బాగ్చి, పోలీస్ అధికారులు హాజరయ్యారు. సైబర్ క్రైమ్ బాధితులకు రికవరీ చేసి చెక్కులను హోం మంత్రి అందజేశారు. చదువుకున్నవారే సైబర్ నేరాలకు గురవుతున్నారని హోం మంత్రి అనిత చెప్పుకొచ్చారు. సైబర్ నేరాలకు గురైన 310 మందికి సుమారు ఆరు కోట్ల రూపాయలు రికవరీ చేసి అందించామని తెలిపారు. సైబర్ క్రైమ్‌లో టెక్నాలజీని పూర్తిగా వాడుతున్నామని వివరించారు. ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సైబర్ క్రైమ్‌లో ఎవరైనా మోసపోతే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. అలాగే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను అందజేస్తున్నామని చెప్పారు. సైబర్ నేరాల దర్యాప్తులో టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలకు బాగా చదువుకున్నవారు కూడా బలవుతున్నారని హోంమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇక, సైబర్ నేరాల నియంత్రణ లో ప్రజల అప్రమత్తత కూడా కీలకమని హోంమంత్రి అన్నారు. ప్రభుత్వం సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతుందని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ముంబైలో భారీ వర్షం

## లోతట్టు ప్రాంతాలు జలమయం

**ముంబయి,**

ముంబై మహానారగాన్ని భారీ వర్షాలుముంచెత్తాయి. ఆదివారం రాత్రి కేవలం నాలుగు గంటల్లోనే 100మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం ప్రభావంతో సబర్బన్ రైలు సర్వీసులకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై నీరు నిలవడంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వీణా నగర్‌లో అత్యధికంగా 160.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ వెల్లడించింది. వర్షం కారణంగా అంధేరి ప్రాంతంలోని సబ్‌వే పూర్తిగా నీట మునిగింది. దీంతో ముందస్తు చర్యగా ఈ అండర్‌పాస్‌లో వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు బీఎంసీ వెల్లడించింది. మరోవైపు వాతావరణం అనుకూలంగా లేనందున విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ పలు ప్రాంతాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లు జారీ చేసింది.

# విపరీతంగా పెరిగిన పాతబంగారం అమ్మకాలు

## ధరలు పడిపోతాయన్న ఆందోళనలతో విక్రయాలు

**ముంబై,**

బంగారాన్ని ఆభరణంగా ధరించేందుకు కొనుగోలు చేసేవారు కొందరైతే.. పెట్టుబడి సాధనంగా భావించి కొనేవారు ఇంకొందరు. ఇలా పెట్టుబడి పెట్టిన వారికి పసిడి ఇటీవల కాలంలో 'కనక వర్షం' కురిపించింది. గడిచిన కొద్దిరోజులుగా పుత్తడి ధర దిద్దుబాటుకు లోనవుతోంది. మరింత పతనం అవుతుందన్న భయాలూ నెలకొన్నాయి. బంగారం కొనుగోళ్లను నిరాశ పరిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఊతమిచ్చినట్లు అవుతుంది.దీంతో కొందరు తమ వద్ద ఉన్న పాత బంగారాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రధానిమోడీ కూడా బంగారం కొనవద్దని హెచ్చరించారు. ఈ క్రమంలో తమ లాకర్లలో మూలుగుతున్న బంగారాన్ని నగదుగా మార్చుకుంటున్నారని సమాచారం. ఇంకా ధర పడిపోతే ఆ మేర లాభాన్ని కోల్పోతామని భావించి విక్రయాలకు దిగుతున్నారు. ఇండియా బులియన్, జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం.. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశీయ కుటుంబాలు 50 టన్నుల బంగారాన్ని విక్రయించినట్లు తేలింది. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 43 శాతం అధికం. అంతర్జాతీయ పరిణామాలతో గడిచిన ఏడాదిగా ఆకాశమే హద్దుగా పెరిగిన పసిడి ధర.. గత కొన్నివారాలుగా తగ్గుముఖం పడుతుండడం తో లాభాల స్వీకరణకు దిగుతున్నారు.

# సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

## ఎన్నికల సంఘం కీలక ప్రకటన

**న్యూఢిల్లీ,**




తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో పాస్‌పోర్ట్ పాత్రపై కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఒక ముఖ్యమైన వివరణ ఇచ్చింది. ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్న లేదా ప్రస్తుతం వివరాలను సవరించుకోవాలన్నా అవసరమైన 12 రకాల ధృవీకరణ పత్రాలలో పాస్‌పోర్ట్ కూడా ఒకటిగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ వివరణ సాధారణ ఓటర్లకు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఎంతో ఊరటనిచ్చే అంశం. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1967 పాస్‌పోర్ట్ చట్టాన్ని ఉటంకిస్తూ, పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణ పత్రమే కానీ, అది పౌరసత్వానికి నిరూపణ కాదని పేర్కొంది. ఈ ప్రకటన సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ పౌరసత్వం విషయంలో సమస్యలు వస్తాయా? ఓటర్ల జాబితాలో పాస్‌పోర్ట్ ఆధారంగా పేరు నమోదు చేయడం సాధ్యం కాదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమయ్యాయి. దీంతో ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. ఎన్నికల సంఘం అధికారుల ప్రకారం, ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తి పేరు చేర్చడానికి ఆ వ్యక్తి భారతీయ పౌరుడై ఉండటం, నిర్ణీత వయసు కలిగి ఉండటం ప్రాథమిక సూత్రం. దీనిని నిరూపించడానికి ఓటరు నమోదు అధికారి కొన్ని పత్రాలను పరిశీలిస్తారు. ఈ పత్రాల జాబితాలో పాస్‌పోర్ట్ ఎప్పటి నుంచో ఉంది. అది అలాగే కొనసాగుతుంది. " పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి గుర్తింపును, నివాసాన్ని ధృవీకరించే కీలక పత్రం. ఇందులో ఎలాంటి మార్పు లేదు" అని ఒక ఉన్నతాధికారి స్పష్టం చేశారు. గతంలో బిహార్‌లో జరిగిన ా×=, అసోంలో జరిగిన ప్రత్యేక సవరణలు, ఆ తర్వాత జరిగిన వివిధ దశల ఓటర్ల జాబితా సవరణలలో కూడా పాస్‌పోర్ట్‌ను ఒక ప్రామాణిక పత్రంగానే పరిగణించారు. గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి కొత్త విధానాన్ని తీసుకురాలేదని, పాత పద్ధతులే అమల్లో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అంటే దశాబ్ద కాలంగా పాస్‌పోర్ట్ అనేది ఓటరుగా నమోదు కావడానికి ఒక నమ్మదగిన ఆధారంగా ఉంటూ వస్తోంది. చట్టపరంగా చూస్తే పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి భారత వెలుపలికి వెళ్లడానికి లేదా తిరిగి రావడానికి ఇచ్చే ప్రయాణ పత్రం. అయితే ఓటర్ల జాబితా తయారీ సమయంలో , సదరు వ్యక్తి వివరాలను సరిచూడటానికి అధికారులు కోరే 12 పత్రాలలో ఇది ఒకటి. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దరఖాస్తుదారు సమర్పించిన ఈ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఓటు హక్కుపై నిర్ణయం తీసుకుంటారు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసేటప్పుడు పాస్‌పోర్ట్ మాత్రమే కాకుండా, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి మరో 11 పత్రాలను కూడా ప్రభుత్వం అనుమతిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కానీ, ఎన్నికల సంఘం కానీ పాస్‌పోర్ట్ ప్రాముఖ్యతను తగ్గించే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఓటరు నమోదు ప్రక్రియలో దరఖాస్తుదారు పత్రాలను అంగీకరించే పూర్తి అధికారం సంబంధిత అధికారులకు ఉంటుంది. పాస్‌పోర్ట్ సమర్పించినప్పుడు దాన్ని నిరాకరించడానికి వీలులేదని తాజా వివరణ ద్వారా స్పష్టమవుతుంది.

# పశ్చిమాసియా ఉద్రిక్తలకు తాత్కాలిక చర్యలు

## నేడు దోహా వేదికగా అమెరికా, ఇరాన్‌ల మధ్య చర్చలు

**న్యూఢిల్లీ,**

పశ్చిమాసియాలో ఇటీవల మళ్లీ చెలరేగిన ఉద్రిక్తతలకు తాత్కాలికంగా విరామం లభించనుంది. అమెరికా, ఇరాన్ కీలక నిర్ణయం తీసుకున్నాయి. చర్చలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో పరస్పర దాడులను నిలిపివేయాలని ఒక ఒప్పందానికి వచ్చాయి. అలాగే మంగళవారం ఇరు దేశాల ప్రతినిధులు ఖతార్‌లోని దోహాలో సమావేశం కానున్నారు. ఈ చర్చల్లో హోర్ముజ్ జలసంధిలో నౌకాయాన భద్రత, వాణిజ్య రవాణా పునరుద్ధరణ, ప్రాంతీయ స్థిరత్వం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. హోర్ముజ్‌లో వాణిజ్య నౌకల సురక్షిత ప్రయాణానికి హామీ ఇవ్వడానికి ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు, ఇరాన్ నౌకాశ్రయాలపై అమలులో ఉన్న కొన్ని పరిమితులను సడలించే అంశాన్ని అమెరికా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇది పూర్తిస్థాయి శాంతి ఒప్పందం కాదని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు . ఇరాన్ అణు కార్యక్రమం, ఆర్థిక ఆంక్షలు, హోర్ముజ్ జలసంధిపై భద్రతా అంశాలు వంటి కీలక సమస్యలపై ఇంకా తుది అంగీకారం కుదరాల్సి ఉంది . ఇటీవలి ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. 24 గంటల వ్యవధిలోనే, అమెరికా రెండుసార్లు ఇరాన్ సైనిక స్థావరాలు, డ్రోన్ బేస్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేసింది. మళ్లీ యుద్ధం మొదలయ్యే అవకాశాలున్నాయనే ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో ఇరు దేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి.

# కేతన్ అగర్వాల్ హత్యలో రోజుకో కొత్తవిషయం

## హత్యకు ముందు ప్రియుడితో

## మాట్లాడిన సియా గోయల్

**ముంబై,**

మహారాష్ట్ర పుణెకు చెందిన ప్రముఖ యువ వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ మర్డర్ కేసులో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తోంది. హత్యకు అరగంట ముందు సియా గోయల్.. తన ప్రియుడు చేతన్ చౌదరికి ఫోన్ చేసి రహస్యంగా మాట్లాడినట్టు కాల్ డీటెయిల్ రికార్డ్స్ ఆధారంగా అధికారులు కనుగొన్నారు. మొబైల్ ఫోన్ల ఫోరెన్సిక్ విశ్లేషణ, సీడీఆర్ పరిశీలనలో ఈ విషయం బయటపడినట్టు తెలిపారు. ఈ కాల్‌ను కుట్రకు సంబంధించిన అత్యంత కీలక డిజిటల్ ఆధారంగా పోలీసులు భావిస్తున్నారు. ఈ సంభాషణలో కేతన్‌తో తానున్న ప్రాపర్ లొకేషన్‌ను ప్రియుడు చేతన్‌కు సియా తెలిపిందని, అక్కడ ఇతర పర్యాటకులెవరూ లేరని నిర్ధారించినట్లు అనుమానిస్తున్నారు. హత్యకు సంబంధించిన ప్రణాళికను దాచిపెట్టేందుకు మూడు నెలలుగా ఇరువురూ సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్స్ వేదికగా షేర్ చేసుకున్న మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ వివరాలను తొలగించినట్లు అధికారులు గుర్తించారు. సదరు డేటాను సైబర్ నిపుణుల సాయంతో వెలికితీసేందుకు యత్నిస్తున్నట్టు తెలిపారు. తొలగించిన సమాచారం, లొకేషన్ వివరాలు, ఇంటర్నెట్ ఐపీ అడ్రస్‌లను పోల్చి చూసి.. ఈ కుట్రను నిరూపించే దిశగా ఆధారాలు సేకరిస్తున్నట్టు స్పష్టం చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కేతన్, సియాలకు నవంబర్‌లో వివాహం జరగాల్సి ఉంది. కానీ ఈ పెళ్లి తనకు ఇష్టం లేకపోవడంతో సియా.. జూన్ 18న లోహగడ్ కోటకు కేతన్‌ను తీసుకెళ్లి కొండపై నుంచి తోసి హతమార్చింది. ఈ కేసులో ఆమె ప్రియుడు చేతన్ చౌదరి కూడా నిందితుడిగా ఉన్నాడు. కాగా.. మే నెలాఖరులోనే సియా ఈ హత్యకు ఎ÷-లాన్ చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. జూన్ 14న తొలిసారి కేతన్‌ను కొండపై నుంచి తోసేందుకు యత్నించగా.. అదృష్టవశాత్తూ కేతన్ తనను తాను కాపాడుకుని ప్రాణాలతో బయటపడ్డారని వెల్లడించారు. ఆ సమయంలో పాము కనిపించడంతో అనుకోకుండా అలా జరిగిందని సియా కట్టుకథ అల్లినట్టు చెప్పారు. ఆ ప్రయత్నం విఫలం కావడంతో ఈ నెల 18న రెండోసారి పక్కా ప్రణాళికతో హత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమా నిస్తున్నారు. ఈ ఎ÷-లాన్‌లో కేతన్ తప్పించుకోకుండా ఉండేందుకు చేతన్ కూడా వారిని వెంబడించినట్టు దర్యాప్తులో వెల్లడైంది. గోయల్, చౌదరీల ఫోన్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఈ విషయాలు బయటపడినట్టు తెలుస్తోంది.

# తిరుమలలో ముగిసిన జేష్ఠ్యాభిషేకం

## మహాశాంతి హోమంతో ముగించిన వేదపండితులు

**తిరుమల**

తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం ఆదివారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునః దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయ నాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శ్రీ సదాశివరావు, శ్రీమతి జానకి దేవి ,శ్రీమతి సుచిత్ర ఎల్లా, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తిరుచానూరులో జరుగుతున్న శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అమ్మవారు పద్మ పుష్కరిణిలో తెప్పపై విహరించి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చారు. అనంతరం గజవాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు పద్మ పుష్కరిణి వద్దనున్న నీరాడ మండపంలో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన తెప్పోత్సవంలో అమ్మవారు ఐదు చుట్లు తిరిగి భక్తులకు అభయప్రద దర్శనం ఇచ్చారు. అనంతరం గజవాహనంపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు ఆశీస్సులు అందించారు. సోమవారం వార్షిక తెప్పోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారు పద్మ పుష్కరిణిలో ఏడు చుట్లు తిరిగి భక్తులను అనుగ్రహించనున్నారు. అనంతరం గరుడ వాహనంపై అమ్మవారు మాడవీధుల్లో విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు.

# వ్యాపారవేత్త వైశాఖ్ అనుమానాస్పద మృతి

**బెంగళూరు,**

ప్రముఖ కన్నడ నటి, బిగ్‌బాస్ ఫేమ్ కృషి తాపండా నివాసంలో ఒక వ్యాపారవేత్త చనిపోయి కనిపించడం బెంగళూరులో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. స్థానిక పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. నటి స్నేహితుడైన 33 ఏళ్ల వైశాఖ్ అనే వ్యాపారవేత్త ఆమె ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం రాత్రి ఈ విషాద ఘటన జరగగా, సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన శాండల్‌వుడ్ వర్గాల్లో సైతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న బెంగళూరు పోలీసు అధికారుల వివరాల ప్రకారం.. ఘటనా స్థలంలో వైశాఖ్ మృతదేహం ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. గది మొత్తం క్షుణ్ణంగా పరిశీలించినప్పటికీ ఎలాంటి సూసైడ్ నోట్ లేదా మరే ఇతర ఆధారాలు పోలీసులకు లభించలేదు. దీంతో ఇది ప్రాథమికంగా ఆత్మహత్యే అని దర్యాప్తు అధికారులు నిర్ధారణకు వచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్ట్‌మార్టం నివేదిక ఆధారంగానే మృతికి గల కచ్చితమైన కారణాలు వెల్లడవుతాయని పోలీసు బృందం స్పష్టం చేసింది.ఈ వ్యవహారంలో ప్రధానంగా అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న.. "ఆమె ఇంట్లో అతను ఎందుకు ఉంటున్నాడు? ఆమెకూ, అతనికీ ఉన్న సంబంధమేంటి?". ఈ అంశంపైపోలీసు వర్గాలు, దర్యాప్తు నివేదికల ఆధారంగా అందుతున్న సమాచారం మేరకు.. వైశాఖ్, నటి కృషి తాపండా ఇద్దరూ సన్నిహిత స్నేహితులు. వైశాఖ్ తన వ్యక్తిగత జీవితంలో నెలకొన్న తీవ్ర వివాదాల కారణంగా గత నెల రోజుల కిందట తన భార్యతో విడిపోయాడు. ఆ సమయంలో అతనికి ఆశ్రయం కల్పించే ఉద్దేశ్యంతోనే నటి తన ఇంట్లో ఉండటానికి అనుమతించినట్లు విచారణలో వెల్లడైంది.వీరి స్నేహం వెనుక మరేదైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో నటి కృషి తాపండా ఇంట్లో లేరని పోలీసుల అధికారిక ప్రకటన ద్వారా స్పష్టమైంది. ఆమె ఇంట్లో లేని సమయం చూసి వైశాఖ్ ఈ అఘాయిత్యానికి పాల్పడటం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆమె తిరిగి వచ్చే సమయానికి లేదా ఇతరులు గమనించేలోపే ఈ ఘటన జరిగిందని పోలీసుల రికార్డులు సూచిస్తున్నాయి. విచారణలో భాగంగా నటి వాంగ్మూలాన్ని కూడా పోలీసులు రికార్డ్ చేసే అవకాశం ఉంది. మృతుడు వైశాఖ్ గత కొంతకాలంగా తీవ్రమైన మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు, వైద్య వర్గాల ద్వారా తెలుస్తోంది.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## విద్యాశాఖ మేల్కొనేది ఎన్నడు?

**ఒకప్పుడు పిల్లల భవిష్యత్తును నిర్మించిన విద్య.. నేడు కుటుంబాల ఆర్థిక భవిష్యత్తునే పరీక్షించే వ్యవస్థగా మారుతోంది. ప్రతి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం తల్లిదండ్రులకు ఆనందం కంటే ఆందోళననే ఎక్కువగా మిగులుస్తోంది. దానిని నియంత్రణ లేని మార్కెట్ శక్తులకు వదిలేస్తే సమాజంలో ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతాయని ఐక్యరాజ్యసమితి విద్యా నిపుణులు చాలాకాలంగా హెచ్చరిస్తున్నారు. యునెస్కో విడుదల చేసిన గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ నివేదికల ప్రకారం దక్షిణాసియా దేశాల్లో విద్య కోసం కుటుంబాలు స్వయంగా భరించాల్సిన వ్యయం గణనీయంగా పెరిగింది.**

ప్రపంచ బ్యాంకు విద్యా ఆర్థిక విశ్లేషణలు కూడా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యారంగం క్రమంగా వాణిజ్యీకరణ వైపు సాగుతోందని సూచి స్తున్నాయి. ఈ ధోరణి తెలుగు రాష్ట్రాల్లోనూ కనిపిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన ప్రతిసారీ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల పెంపు మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఆర్థిక సవాలుగా మారుతోంది. ఒకప్పుడు సేవా రంగంగా భావించిన విద్య, ఇప్పుడు భారీ పెట్టుబడులు తిరిగే రంగంగా మారిందనే చర్చ కొనసాగుతోంది. విద్యాశాఖ పర్యవేక్షణ, ప్రభుత్వ నియంత్రణ, యాజమాన్యాల స్వేచ్ఛ మధ్య సమతుల్యత లోపిస్తోందా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణ కోసం గత దశాబ్దానికి పైగా వివిధ కమిటీలు ఏర్పాటు చేయబడినా, సమగ్ర చట్టపరమైన వ్యవస్థ ఇంకా అమలులోకి రాలేదనే అభిప్రాయాలు ఉన్నాయి. 2017లో ఏర్పాటైన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ 2020లో సమర్పించిన నివేదికలో ఫీజుల పెంపుపై పరిమితులు విధించాలని సూచించింది. అనంతరం ఏర్పాటైన కమిటీలు కూడా నియంత్రణ వ్యవస్థ అవసరాన్ని ప్రస్తావించినప్ప టికీ, వాటి సిఫారసులు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదని పరిశీలకులు పేర్కొంటున్నారు. నేషనల్ శాంపిల్ సర్వే 80వ రౌండ్–2025 ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు విద్యపై కుటుంబాల సగటు వార్షిక వ్యయం రూ.35,104 కాగా, పట్టణ ప్రాంతాల్లో అది రూ.41,475కు చేరింది. హైదరాబాద్లోని కొన్ని ప్రాంతాల్లో ఎల్కేజీ, యూకేజీ ప్రవేశాలకే రూ.2 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇక ఆదిలాబా ద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వంటి నగరాల్లోని కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో రూ.65 వేల నుంచి రూ.1 లక్ష వరకు ఫీజులు అమలులో ఉన్నట్లు తెలుస్తోంది. ఫిన్లాండ్, సింగపూర్, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రాథమిక విద్యను అత్యున్నత ప్రమాణాలతో, అందరికీ సమానంగా ఉచితంగా లేదా ప్రభుత్వ పూర్తి నియంత్రణలో అందించడం ఒక ప్రాథమిక సూత్రంగా కొనసాగుతోంది. అంతర్జాతీయ విద్యా ప్రమాణాల ప్రకారం తరగతి గది పరిమాణం, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి, మానసిక వికాసానికి అవసరమైన క్రీడా వసతులు, అలాగే ప్రైవేట్ సంస్థల లాభాల శాతంపై కఠిన నియంత్రణ ఉంటుంది. కానీ మన దేశంలో, ముఖ్యంగా ప్రాంతీయ విద్యా రంగంలో 'ఇంటర్నేషనల్ స్కూల్' అనే బోర్డు చాలా సందర్భాల్లో ప్రచార సాధనంగా మాత్రమే మారుతోందనే విమర్శలు ఉన్నాయి.

## పీఎంజేజేబీవై నామినీకి రూ. 2 లక్షల చెక్కు అందజేత

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూన్ 30:**

మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ ) భీమారం శాఖలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం కింద బీమా చేయించుకున్న నర్వ గ్రామానికి చెందిన బైరనేని కేశయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన కేవలం రూ. 436 లతో ఈ ఇన్సూరెన్స్లో పేరు నమోదు చేసుకున్నారు.కేశయ్య అకాల మరణంతో ఆయన కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, పథకం నిబంధనల ప్రకారం లభించిన రూ. 2 లక్షల క్లెయిమ్ చెక్కును మంగళవారం నామినీగా ఉన్న ఆయన భార్య బైరనేని మధును కి ఎస్బీఐ అధికారులు అందజేశారు. బ్యాంక్ కార్యనిర్వహణాధికారి (మేనేజర్) జి. సుబ్బారెడ్డి, క్షేత్ర పర్యవేక్షణాధికారి వి. రామచంద్రు కలిసి ఈ చెక్కును బాధితురాలికి అప్పగించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ పీఎంఎస్బీవై , పీఎంజేజేబీవై ఇన్సూరెన్స్లు తప్పకుండా చేసుకోవాలి. ఆపత్కాలంలో ఇవి వారి కుటుంబానికి కొండంత ఆర్థిక సహాయంగా, తోడుగా నిలుస్తాయని జి. సుబ్బారెడ్డి, ఎస్బీఐ భీమారం శాఖాధికారి అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది డి. మనోజ్ కుమార్, బి. శంకర్, కె. సతీష్ కుమార్, ఆర్. గణ కామేష్లతో పాటు పెద్ద సంఖ్యలో బ్యాంక్ ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు. బాధితుడి కుటుంబానికి సకాలంలో బీమా సొమ్ము అందేలా చూసిన బ్యాంక్ అధికారులను గ్రామస్తులు అభినందించారు.



## కొత్త ఎఫ్.సి.ఆర్.ఏ పోర్టల్ మరియు ఈ-ఓ.సి.ఐ కార్డులను ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, జూన్ 30,(**

కేంద్ర హోం మరియు సహకార శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం న్యూఢిల్లీలో ఎఫ్.సి.ఆర్.ఏ రెండు పాయింట్ సున్నా పోర్టల్ మరియు ఎలక్ట్రానిక్ ఓ.సి.ఐ (ఈ–ఓ.సి.ఐ) కార్డును లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి, విదేశాంగ కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పౌరుల సౌలభ్యాన్ని పెంచే దిశగా ఈ రెండు కొత్త కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని, ముఖ్యంగా యాభై లక్షల మందికి పైగా ఓ.సి.ఐ కార్డుదారులకు ఇది మేలు చేస్తుందని మంత్రి ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కనీస ప్రభుత్వం, గరిష్ట పాలన అనే సూత్రం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. పాలకుల ఉద్దేశం స్వచ్ఛంగా, విధానం స్పష్టంగా ఉండి, సాంకేతికతను స్వీకరించే మనస్తత్వం ఉన్నప్పుడు నిజాయితీపరులకు పాలన సులభతరంగా మారుతుందని, తప్పు చేసే వారిపై కఠిన నిఘా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రెండు వేల పద్నాలుగుకు ముందు విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్.సి.ఆర్.ఏ) వ్యవస్థ ఫైళ్లలో చిక్కుకుపోయి సరైన పర్యవేక్షణకు నోచుకోలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ వ్యవస్థను మరింత బలోపేతం చేశామని ఆయన గుర్తు చేశారు. విదేశీ విరాళాల ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో దరఖాస్తుల ప్రక్రియను సులభతరం చేస్తూనే, దేశ భద్రత దృష్ట్యా వాటిపై పటిష్ట నిఘా ఉంచడం ఎంతో అవసరమని మంత్రి తెలిపారు. ఈ కొత్త పోర్టల్ ద్వారా ఇకపై భౌతికంగా పత్రాలను సమర్పించాల్సిన అవసరం ఉండదని, అలాగే విదేశీ విరాళాల ముసుగులో వచ్చే అక్రమ నిధులపై పర్యవేక్షణ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం కింద నిబంధనల పాటింపును సులభతరం చేయడానికి మరియు పర్యవేక్షణ యంత్రాంగాన్ని బలోపేతం చేయడానికి ఎఫ్.సి.ఆర్.ఏ రెండు పాయింట్ సున్నా పోర్టల్ ను అభివృద్ధి చేశారు. దీని ద్వారా దరఖాస్తులు, పునరుద్ధరణలు మరియు వార్షిక రిటర్నుల ప్రక్రియ పూర్తిగా డిజిటల్ గా మారింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పద్నాలుగు వేల ఐదు వందల క్రియాశీల సంస్థలు పనిచేస్తుండగా, ఏటా పదిహేను వేల నుండి ఇరవై వేల దరఖాస్తులు వస్తున్నాయి. ఈ పోర్టల్ను ఆధార్, పాన్, ఓ.సి.ఐ, ఎన్.జి.ఓ దర్పణ్, ఐ.సి.ఏ.ఐ కు చెందిన యు.డి.ఐ.ఎన్ వంటి ప్రధాన ప్రభుత్వ డేటాబేస్లతో అనుసంధానించారు. పత్రాల విశ్లేషణ కోసం ఓ.సి.ఆర్ మరియు ఈ–సైన్ వంటి అధునాతన సదుపాయాలను ఇందులో పొందుపరిచారు.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట







## సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి నూర్ అహ్మద్

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే ఆటగాళ్ల బదిలీల వ్యవహారం క్రికెట్ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ పదవి నుంచి తప్పుకున్న రిషబ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్తుండటం.. బదులుగా కుల్దీప్ యాదవ్ లక్నో జట్టులోకి వస్తున్నాడనే వార్తలతో ట్రేడింగ్ మార్కెట్ ఇప్పటికే వేడెక్కింది. ఈ క్రమంలోనే సీఎస్కే స్టార్ స్పిన్నర్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన నూర్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి ట్రేడ్ చేయబోతున్నారంటూ ఎక్స్ వేదికగా ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. వైరల్ అవుతున్న సోషల్ మీడియా పోస్టుల ప్రకారం.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం తమ జట్టులోకి ఓ మంచి స్పిన్నర్‌ను తీసుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే సీఎస్కే స్పిన్నర్ నూర్ అహ్మద్ ప్రదర్శన పట్ల ఆరెంజ్ ఆర్మీ యాజమాన్యం ఎంతో నమ్మకంతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## మెస్సీ పేరు వినగానే అసహనం!

ఫిఫా వరల్డ్ కప్ 2026లో పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్నాడు. ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ 5–0 తేడాతో ఘనవిజయం సాధించగా.. రొనాల్డో రెండు అద్భుతమైన గోల్స్ చేశాడు. ఈ గోల్స్‌తో ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన ప్రపంచంలోనే ఏకైక ఆటగాడిగా క్రిస్టియానో రొనాల్డో చరిత్ర సృష్టించాడు. అంతే కాకుండా వరల్డ్ కప్‌లలో పోర్చుగల్ తరఫున అత్యధిక గోల్స్ (10) చేసిన ఆటగాడిగా కూడా రికార్డు సాధించాడు. అయితే ఈ చారిత్రాత్మక విజయం తర్వాత మీడియా సమావేశంలో చోటుచేసుకున్న ఓ సంఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.మ్యాచ్ ముగిసిన అనంతరం 'మిక్స్‌డ్ జోన్' ఇంటర్వ్యూలో క్రిస్టియానో రొనాల్డో మీడియాతో మాట్లాడుతుండగా.. ఒక స్పానిష్ జర్నలిస్ట్ అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ, కిలియన్ ఎంబాపేల గురించి ప్రశ్నించడం ప్రారంభించారు. అయితే ఆ ప్రశ్న పూర్తిగా ముగియక ముందే రొనాల్డో తీవ్ర అసహనానికి గురయ్యారు. జర్నలిస్ట్ వైపు నుంచి ముఖం తిప్పేసుకుని, పక్కనే ఉన్న మరో రిపోర్టర్ వైపు సైగ చేస్తూ తదుపరి ప్రశ్న అడగాలని కోరాడు. దీంతో సదరు రిపోర్టర్ తన ప్రశ్నను మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. నాకౌట్ రౌండ్‌లో పోర్చుగల్, అర్జెంటీనా జట్లు తలపడే అవకాశం ఉందనే అంశంపై జర్నలిస్టులు ప్రశ్నించగా.. రొనాల్డో కొంతమేర స్పందించాడు. "దీనికి ఏం సమాధానం చెప్పాలో నాకు తెలియడం లేదు. ఈ ప్రశ్నకు పెద్దగా అర్థం లేదు, కానీ ఒకవేళ ఆ మ్యాచ్ జరిగితే మాత్రం చాలా అద్భుతంగా ఉంటుంది" అని రొనాల్డో అన్నాడు. అయితే ఆ తర్వాత కూడా జర్నలిస్టులు మెస్సీ చేసిన గోల్స్ గురించి పదే పదే ప్రశ్నించడంతో రొనాల్డోకు కోపం నశాలానికి అంటింది. "నాకు ఇతరుల గురించి ఎలాంటి పట్టింపు లేదు, అక్కడ ఎంబాపే కూడా గోల్స్ చేశాడు" అని కోపంగా సమాధానమిస్తూ ఇంటర్వ్యూ మధ్యలోనే అక్కడి నుంచి వెళ్లిపోయాడు. క్రిస్టియానో రొనాల్డో, లియోనెల్ మెస్సీల మధ్య మైదానంలో ఉన్న పంతం, పోటీ ఈనాటిది కాదు. గత రెండు దశాబ్దాలుగా వీరిద్దరిలో అత్యుత్తమ ఆటగాడు ఎవరనే అంశంపై ఫుట్‌బాల్ ప్రపంచంలో నిరంతరం చర్చ జరుగుతూనే ఉంది. ముఖ్యంగా 2009 నుంచి 2018 మధ్య కాలంలో రొనాల్డో రియల్ మాడ్రిడ్‌కు, మెస్సీ బార్సిలోనా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ స్పానిష్ లీగ్ 'లా లిగా'లో ఆడినప్పుడు వీరి మధ్య పోటీ పీక్స్‌కు చేరింది. ఇప్పటికీ వీరిద్దరి అభిమానులు సామాజిక మాధ్యమాలలో ఒకరినొకరు ట్రోల్ చేసుకుంటూనే ఉంటారు. రొనాల్డో తాజా ప్రవర్తనతో మైదానం వెలుపల కూడా వీరి మధ్య ఉన్న రైవల్రీ మరోసారి స్పష్టమైంది.




## 15మందితో టీమిండియా వన్డే ప్రపంచకప్ 2027 స్క్వాడ్..

వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా టీమిండియా ఇప్పటి నుంచే సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. త్వరలో ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం ప్రకటించిన జట్టును పరిశీలిస్తే.. రాబోయే ప్రపంచకప్‌లో భారత్ తరఫున బరిలోకి దిగే 15 మంది ఆటగాళ్లు ఎవరనేదానిపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్లు ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇంగ్లాండ్ పర్యటన కోసం బలిష్టమైన వన్డే జట్టును ప్రకటించింది. జూలై 19 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కేవలం ద్వైపాక్షిక సమరం మాత్రమే కాదు.. రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌నకు పునాది అని విశ్లేషకులు భావిస్తున్నారు. జట్టులో సీనియర్ల పునరాగమనం, కుర్రాళ్ళకు దక్కిన అవకాశాలను బట్టి చూస్తే, రాబోయే నాలుగేళ్ల పాటు వన్డేల్లో కొనసాగే కోర్ టీమ్ ఇదేనని స్పష్టమవుతోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో సెలెక్షన్ కమిటీ దీర్ఘకాలిక ప్రణాళికతోనే ఈ అడుగులు వేసింది. ఈ సిరీస్ కోసం భారత జట్టులోకి రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ తిరిగి వచ్చారు. అయితే, అఫ్గానిస్తాన్‌తో జరిగిన వన్డేలో కేవలం 86 బంతుల్లో 110 పరుగులతో అద్భుత శతకం బాదిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ జట్టులో చోటు దక్కకపోవడం గమనార్హం. జైస్వాల్ స్థానంలోనే కోహ్లీ జట్టులోకి వచ్చారు. వీరితో పాటు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా జట్టులోకి తిరిగొచ్చారు.

# హైదరాబాద్‌ను ఎయిర్‌టెల్ రెండో ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ మిట్టల్ భేటీ



ఎంసీఆర్హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్ మర్యాదపూర్వకంగా మంగళవారం నాడు కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యలో చేపడుతున్న సంస్కరణలు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చడం, పాలిటెక్నిక్ కళాశాలల అభివృద్ధి తదితర అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు. అలాగే చందన్‌వెల్లిలో నిర్మిస్తున్న డేటా సెంటర్‌ను త్వరగా ప్రారంభించాలని, తెలంగాణలో భారీ ఏఐ, డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సునీల్ మిట్టల్.. భారతీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాద్‌ను ఎయిర్‌టెల్ సంస్థకు రెండో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, డేటా సెంటర్ల సామర్థ్యంతో పాటు ఫైబర్ కనెక్టివిటీని మరింత విస్తరిస్తామని ఈ సందర్భంగా సునీల్ మిట్టల్ స్పష్టం చేశారు.

# భారత సైన్యాధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతల స్వీకారం



భారత సైన్యానికి నూతన అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సైన్యాధిపతిగా విశేష సేవలందించిన జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ విరమణ చేయడంతో, ఆయన స్థానంలో 31వ ఆర్మీ చీఫ్ గా జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతలు చేపట్టారు. ఈ అత్యున్నత పదవిని చేపట్టడానికి ముందు ఆయన దేశానికి ఉప సైన్యాధిపతిగా సేవలు అందించారు. జనరల్ ధీరజ్ సేథ్ నియామకంతో భారత సైన్యంలో ఒక అరుదైన రికార్డు నమోదైంది. 1997 తర్వాత ఆర్మర్డ్ కోర్ (ట్యాంక్ రెజిమెంట్) విభాగం నుంచి సైన్యాన్ని నడిపించే అత్యున్నత బాధ్యత దక్కించుకున్న మొదటి అధికారిగా ఆయన చరిత్ర సృష్టించారు. 1986 డిసెంబర్ నెలలో రెండవ లాన్సర్స్ రెజిమెంట్ లో అధికారిగా ప్రస్థానం ప్రారంభించిన ఆయనకు దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సైనిక అనుభవం ఉంది. తన సుదీర్ఘ కెరీర్ లో పాకిస్తాన్ సరిహద్దులతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన సదరన్ కమాండ్, సౌత్ వెస్ట్రన్ కమాండ్ రెండింటికీ కమాండర్ గా వ్యవహరించిన అరుదైన ఘనత ఆయన సొంతం. జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాద నిరోధక ఆపరేషన్లు, ఐక్యరాజ్యసమితి శాంతిభద్రతల మిషన్ లో ఆయన అందించిన విశిష్ట సేవలకు గానూ పరమ విశిష్ట సేవా పతకం, ఉత్తమ యుద్ధ సేవా పతకం లభించాయి. ఇకపై సైన్యంలో ఆధునిక సాంకేతికత, డ్రోన్ల వినియోగాన్ని పెంచడంతో పాటు సమీకృత యుద్ధ బృందాల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు.

# హుజూర్‌నగర్ పోలీసుల సత్వర స్పందన.. మహిళకు చేరిన బంగారు పుస్తెల తాడు

హుజూర్‌నగర్ పట్టణ పోలీసుల సత్వర స్పందన, సీసీ కెమెరాల నిఘా నెట్‌వర్క్ సహాయంతో ఓ మహిళ పోగొట్టుకున్న బంగారు పుస్తెల తాడు గంటల వ్యవధిలోనే భద్రంగా ఆమెకు చేరింది. సమయస్ఫూర్తితో వ్యవహరించిన పోలీసుల తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్‌లోని వెంకటేశ్వర కాలనీకి చెందిన వైష్ణవి అనే మహిళ మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మట్టపల్లి



బైపాస్ రోడ్డులోని వీటీ టెంపుల్ వద్ద స్థానిక ఆటో ఎక్కారు. ఆమె పాత బస్టాండ్ వద్ద దిగిన తర్వాత, తన మెడలోని బంగారు పుస్తెల తాడు ఆటోలోనే జారిపోయినట్లు గమనించారు. ఆందోళనకు గురైన బాధితురాలు వెంటనే హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ తక్షణమే స్పందించి పట్టణంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సదరు మహిళ ప్రయాణించిన ఆటోను వేగంగా గుర్తించి, ఆటో డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. అనంతరం ఆటోను తనిఖీ చేయగా అందులో ఆ మహిళకు చెందిన పుస్తెల తాడు లభ్యమైంది. రికవరీ చేసిన బంగారు పుస్తెను హుజూర్‌నగర్ పోలీసుల సమక్షంలో బాధితురాలికి సురక్షితంగా అందజేశారు. పోలీసుల సత్వర చర్యలతో అతి తక్కువ సమయంలోనే తాను పోగొట్టుకున్న పుస్తెను తిరిగి ఇప్పించిన హుజూర్‌నగర్ పోలీస్ సిబ్బందికి బాధితురాలు వైష్ణవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# యూరియా పంపిణీలో కాంగ్రెస్ ఘోర వైఫల్యం:ఎంపీ రఘునందన్‌రావు

తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలను పూర్తిగా తిప్పికొట్టారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియా కోటాను క్రమం తప్పకుండా పంపిస్తోందని, కానీ క్షేత్రస్థాయిలో రైతులకు దానిని సక్రమంగా పంపిణీ చేయడంలో ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. గతంలో ఢిల్లీలో ధర్నా చేసిన వ్యక్తి ఇప్పుడు ఎక్కడున్నారో అందరికీ తెలుసని, రేపు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎక్కడికి చేరుతుందో వేచి చూడాలంటూ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నాయకత్వంపై రఘునందన్‌రావు ఘాటు



విమర్శలతో విరుచుకుపడ్డారు. తమ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నిరంతరం ప్రజల్లో ఉంటూ పరిగెత్తే యువ నాయకుడని ఆయన కొనియాడారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒకసారి కూర్చుంటే కనీసం లేవలేని స్థితిలో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ ఏకైక లక్ష్యమని, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఎంపీ రఘునందన్ రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజు బాధ్యతల స్వీకారం



తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన మంగళవారం అధికారికంగా విధుల్లో చేరారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పదవీ విరమణ చేయనుండటంతో, ఆయన స్థానంలో సంజయ్ జాజును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. 1992 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన సంజయ్ జాజుకు పరిపాలనా రంగంలో సుదీర్ఘ అనుభవం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆయన పలు కీలక పోస్టుల్లో బాధ్యతలు నిర్వర్తించారు. విజయవాడ సబ్ కలెక్టర్ గా ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గా, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ అదనపు కమిషనర్ గా, కమిషనర్ గా విశేష సేవలు అందించారు. అలాగే పౌరసరఫరాల సంస్థ కమిషనర్ గా కూడా పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం 2014 నుంచి సంజయ్ జాజు కేంద్ర సర్వీసుల్లో కొనసాగుతున్నారు. కేంద్రంలోని వివిధ కీలక శాఖల్లో తనదైన ముద్ర వేసిన ఆయన, తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టేందుకు తిరిగి రాష్ట్ర సర్వీసులోకి వచ్చారు. ఈ కీలక బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజు 2029 ఫిబ్రవరి వరకు సర్వీసులో కొన సాగనున్నారు. సుదీర్ఘ కాలం పాటు ఆయన ఈ పదవిలో ఉండనుండటంతో రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకోవడంతో పాటు పనుల్లో వేగం పుంజుకునే అవకాశం ఉందని సచివాలయ వర్గాలు భావిస్తున్నాయి. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పలువురు ఐఏఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

## కొత్తపేట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కళాశాలల బహిష్కరణ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా విద్యార్థులు మరియు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కొత్తపేట చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎలాంటి మార్పులు లేకుండా యథావిధిగా కొనసాగించాలని కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపే విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. ఫీజు చెల్లింపు అనేది ప్రభుత్వ దయ కాదని, అది విద్యార్థుల హక్కు అని ఆయన పేర్కొన్నారు. ఈ రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి, నాయకులకు మరియు వివిధ ప్రజాసంఘాలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# జీఎస్టీకి తొమ్మిదేళ్లు: దేశ ఆర్థిక వ్యవస్థలో చరిత్రాత్మక పన్ను సంస్కరణలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా వసూలు చేసే పన్నుల స్థానంలో దేశవ్యాప్తంగా సమగ్రమైన విధానాన్ని తీసుకురావడం ద్వారా పరోక్ష పన్నుల వ్యవస్థలో జీఎస్టీ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. ఒకే దేశం ఒకే పన్ను అనే దార్శనికతతో 2017 జూలై 1వ తేదీన ఈ విధానం అమల్లోకి వచ్చింది. గత తొమ్మిదేళ్లలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ విధానాన్ని ఇది మరింత బలోపేతం చేసింది. 17 రకాల విభిన్న పన్నులను, 13 రకాల సెస్సులను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి పన్నుపై పన్ను పడే భారాన్ని జీఎస్టీ తొలగించింది. ఇదొక గమ్యస్థాన ఆధారిత వినియోగ పన్ను కాబట్టి వస్తువులు లేదా సేవలు చివరిగా ఎక్కడ వినియోగించబడతాయో ఆ రాష్ట్రానికే పన్ను ఆదాయం దక్కుతుంది. మానవ వినియోగానికి ఉపయోగించే మద్యం మినహా దాదాపు అన్ని రకాల వస్తు, సేవలు దీని పరిధిలోకి వస్తాయి. రాష్ట్రాల పరిధిలోని సరఫరాలపై కేంద్రం సీజీఎస్టీ, రాష్ట్రాలు ఎస్‌జీఎస్టీ విధిస్తుండగా, అంతర్రాష్ట్ర సరఫరాలపై ఐజీఎస్టీ వసూలు చేస్తారు. కేంద్రం, రాష్ట్రాలు చెరో సగం వాటా కలిగిన జీఎస్టీఎన్ సంస్థ ఈ పన్ను వ్యవస్థకు అవసరమైన ఉమ్మడి డిజిటల్ మౌలిక సదుపాయాలను అందిస్తోంది. సామాన్యుల జీవితాలను మెరుగుపరచడంతో పాటు వ్యాపార వర్గాలకు పన్ను విధానాలను సరళీకరించే ఉద్దేశంతో జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణలకు ఆమోదం తెలిపారు. జీఎస్టీ 2.0 గా పిలిచే ఈ కొత్త సంస్కరణలు 2025 సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. దీనిలో భాగంగా పన్ను నిర్మాణాన్ని ప్రధానంగా 5 శాతం, 18 శాతం స్లాబులకు కుదించారు. లగ్జరీ, సిన్ గూడ్స్ అనగా లాటరీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకు, కార్బోనేటెడ్ పానీయాలు, విలాసవంతమైన కార్లు, పడవలు, ప్రైవేట్ విమానాలపై 40 శాతం పన్నును ప్రవేశపెట్టారు. అలాగే గృహ అవసరాలకు రక్షణ కల్పిస్తూ బీమా, అత్యవసర మందులపై జీఎస్టీ మినహాయింపులు ఇచ్చారు. సిమెంట్, హస్తకళల వంటి వాటిపై పన్ను తగ్గించడం వల్ల ఎంఎస్ఎంఈలకు ఉత్పత్తి ఖర్చులు తగ్గాయి. ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ల సవరణల ద్వారా దేశీయంగా ఎగుమతులను ప్రోత్సహిస్తున్నారు. చిన్న వ్యాపారులు, పన్ను చెల్లింపుదారుల







కోసం నిబంధనలను మరింత సులభతరం చేశారు. వస్తువుల సరఫరాదారుల రిజిస్ట్రేషన్ పరిమితిని 20 లక్షల నుంచి 40 లక్షల రూపాయలకు, కాంపోజిషన్ స్కీమ్ పరిమితిని 75 లక్షల నుంచి 1.5 కోట్ల రూపాయలకు పెంచారు. 5 కోట్ల రూపాయల వరకు వార్షిక టర్నోవర్ ఉన్నవారికి క్యూఆర్ఎంపీ పథకాన్ని 2020లో ప్రవేశపెట్టారు. ఈ కామర్స్ ద్వారా అంతర్రాష్ట్ర వ్యాపారం చేసే చిన్న విక్రేతలకు 2023 అక్టోబర్ నుంచి తప్పనిసరి రిజిస్ట్రేషన్ నిబంధనల నుంచి మినహాయింపు కల్పించారు. 2017 నుంచి 2020 వరకు ఉన్న పాత డిమాండ్ నోటీసులపై వడ్డీ, జరిమానాల మినహాయింపును కూడా అందించారు. పన్ను పరిపాలనలో సాంకేతికత వినియోగం పెరగడంతో ఈ వ్యవస్థ మరింత పారదర్శకంగా మారింది. ఈ ఇన్వాయిసింగ్ విధానం, పోర్టల్ ద్వారా ఆటోమేషన్ ఫైలింగ్ ప్రక్రియల వల్ల మాన్యువల్ తప్పులు తగ్గాయి. పన్ను ఎగవేతలను గుర్తించడానికి కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. దీని ఫలితంగా పన్ను చెల్లింపుదారుల సంఖ్య 2017లో 66.5 లక్షలు ఉండగా, 2026 మే నాటికి 1.65 కోట్లకు చేరుకుంది. అలాగే 2017-18లో 7.4 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు, 2025-26 నాటికి 22.27 లక్షల కోట్లకు వృద్ధి చెందాయి. 2026 ఏప్రిల్-మే మాసాల్లోనే ఈ వసూళ్లు 4.37 లక్షల కోట్లకు చేరడం విశేషం. ఈ నిరంతర సంస్కరణలు వికసిత్ భారత్ సాధన దిశగా దేశ పురోగతికి ఎంతగానో తోడ్పడుతున్నాయి.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన మహిళకు రూ.20 వేల జరిమానా

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 30**



ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల శ్రీలత బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మంగళవారం రూ.20 వేల జరిమానా విధించారు.ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో చట్టవిరుద్ధంగా నాటు సారాయి విక్రయించిన కేసులో దుగ్యాల శ్రీలతను ముత్తారం తహసీల్దార్ ఎదుట రూ.1 లక్ష పూచీకత్తుతో ఏడాది కాలానికి బైండోవర్ చేశారు. అనంతరం బైండోవర్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఈ నెల 20న మరోసారి నాటు సారాయి విక్రయిస్తూ పట్టుబడటంతో ఆమెపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ.20 వేల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మంథని ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ, ముత్తారం మండలంలో చట్టవిరుద్ధంగా నాటు సారాయి తయారీ, విక్రయం, రవాణా వంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు సారాయికి సంబంధించిన సమాచారం ఉన్నవారు 8712658820 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో రాకేష్ కుమార్, ఎస్ఐ సాయికుమార్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.15 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 30**

మంథని నియోజకవర్గం మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన తాళ్లపల్లి దుర్గయ్య వైద్య చికిత్స కోసం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.15 లక్షల ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు.ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్లపల్లి దుర్గయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,15,000 ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రి సహాయకులు సంబంధిత పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా తమ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తాళ్లపల్లి దుర్గయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే బలమైన పునాది

### సామాజిక వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : మండల విద్యాధికారి బి. శ్రీనివాస్

**అర్జున్ సమాచారం । జూన్ 30 । జైపూర్ మండల ప్రతినిధి:**

సామాజిక వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ అన్నారు. జైపూర్ మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కొమ్మెర రమాదేవి ఉద్యోగ విరమణ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.నాలుగు దశాబ్దాలకు పైగా విద్యార్థులకు విద్యాబోధన చేసి గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో బోధన మరింత సవాలుగా మారిందని, ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ ఉపాధ్యాయుల అనుభవాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు.కొమ్మెర రమాదేవి విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయి స్థానం సంపాదించుకున్నారని ప్రశంసించారు. ఆమె అందించిన విద్యా సేవలు




చిరస్మరణీయమని కొనియాడారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహచర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభకు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రమేష్ బాబు, ఎం. సత్తిరెడ్డి, డి. సహదేవ్, బి. నవీన్ కుమార్, జి. సంధ్యారాణి, పి. మంజుల, జి. రవీందర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో కండక్టర్‌గా ప్రారంభమైన ప్రయాణం... మంచిర్యాలలో ఏడీసీగా గౌరవ పదవీ విరమణ

**అర్జున్ సమాచారం । జూన్ 30 । మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల, జూన్ 30: 1988లో నిర్మల్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన మంచిర్యాల ఆర్టీసీ డిపో ఏడీసీ వెంగళ సత్యనారాయణ, ఆయన సతీమణి స్వరూపతో కలిసి మంగళవారం (జూన్ 30) గౌరవప్రదంగా పదవీ విరమణ చేశారు. 38 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు లేకుండా నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించిన ఆయన, తన ప్రతిభతో పదోన్నతులు సాధిస్తూ అసిస్టెంట్ డిపో కంట్రోలర్ (ఏడీసీ) హోదాకు చేరుకున్నారు. అనంతరం మంచిర్యాల ఆర్టీసీ డిపోలో ఏడీసీగా బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగ జీవితానికి విజయవంతంగా ముగింపు పలికారు. ఉద్యోగ జీవితమంతా ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించడంలో, సహోద్యోగులతో సత్సంబంధాలు



కొనసాగించడంలో, సంస్థ అభివృద్ధికి కృషి చేయడంలో వెంగళ సత్యనారాయణ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన సేవలను అధికారులు, సహోద్యోగులు కొనియాడుతూ ఘనంగా సన్మానించి భావోద్వేగ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అర్జున్ సమాచారం దినపత్రిక సంపాదకులు లింగం రాజయ్య వెంగళ సత్యనారాయణను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 38 సంవత్సరాల పాటు మరకలేని సేవా ప్రస్థానాన్ని అభినందిస్తూ, ఆయన నిజాయితీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, సేవాభావం నేటి ఉద్యోగులకు ఆదర్శమని కొనియాడారు. పలువురు మాట్లాడుతూ, వెంగళ సత్యనారాయణ ఉద్యోగ జీవితం ముగిసినప్పటికీ ఆయన అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని, సమాజంలోనూ అదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# కార్యకర్తల అవగాహనా సదస్సులో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి

**అర్జున్ సమాచారం :జూన్ 30జగిత్యాల ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి వర్యులు టి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, , తాటిపర్తి రాంచంద్ర రెడ్డి, తాటిపర్తి జఖ రెడ్డి, పాక్స్ ఛైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి,సర్పంచ్ జున్ను రాజేందర్, పొట్టవతిని సతీష్, శీలం సురేందర్, స్వామి రెడ్డి, పోనిశెట్టి మహేష్, రవి, మల్లారెడ్డి,వంశీ, చెవుల గంగన్న, మాజీ ఎంపీపి ధర రమేష్ బాబు, శ్రీరాముల గంగాధర్లతో కలిసి, సర్ పై అవగాహన కల్పించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో సర్ లో ఎప్పుడూ కూడా ఇటువంటి ఆంక్షలు లేవు . ఓటరు ఉన్నారా లేదా అని పరిశీలించారు...మృతుల ఓటర్లు తొలగించారు. ఎన్నికల సంఘం సర్ తో ప్రజల్లో భయానక వాతావరణం నెలకొల్పింది.సర్ పేరిట పశ్చిమ బెంగాల్లో 30 లక్షల ఓట్లు తొలగించారు.సర్ లో ఆంక్షలు అధికార పార్టీ తో పాటు ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ కూడా అంతే బాధ్యత.సర్ తో ప్రతి ఓటరును కలిసే అవకాశం వస్తుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..ఓటు తొలగిస్తే అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది.. సంబంధిత పత్రాల సమర్పణతో ఓటు నమోదు చేస్తారు.బీ ఆర్ ఎస్ తరపున ఓటరుకు అండగా ఉండేందుకు లీగల్ సలహాలు, సూచనల కోసం కమిటీ పనిచేస్తుంది. ప్రతి పక్ష పార్టీ అంటే.. ప్రజా పక్షం.. కేసీఆర్ నాయకత్వం పట్ల విశ్వాసంతో ఉన్నాను..ప్రజలను అబద్ధపు ఆశల పల్లకిలో ఊరేగించి, కాంగ్రెస్ అధికారంలో కి వచ్చింది.రేవంత్ రెడ్డి రైతు బంధు రెండు ఎకరాలకు ఇచి ఎగవేశారు.ఏ విధమైన ఆంక్షలు లేకుండా రైతు బంధు ఇచ్చారు.దేశంలో ఎక్కడా లేని విధము గా రైతు బంధు అమలు చేశారు.ప్రభుత్వం రైతు బీమా ప్రీమియం చెల్లించలేకపోవడంతో బీమా కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.ప్రతి క్వింటాల్ పై సుమారు 8 కిలోల చొప్పున కోత కోశారు. ఎకరానికి ఆరు వేలు దోపిడి చేశారు.ఉన్న మాట అంటే ఉలిక్కిపడుతున్నారు..ధర్మ కాంట్ ప్రకారం పేమెంట్ చెల్లించకుండా ట్రక్ షీట్ ప్రకారం చెల్లించారు.బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరిన తర్వాత మానసికంగా సంతోషంగా ఉన్న.. ప్రజల పక్షాన పోరాటం చేయడం నా నైజం..నేను ప్రతి పక్షంలో ఉన్నా కేసీఆర్ 70 కోట్లు మంజూరు చేశారు.. కేసీఆర్ పాలనలో ఒకే విధమైన పాలసీ అమలు చేశారు.పారిశుద్ధ్యం కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించాలి.. కానీ నిధులు విడుదల చేయకుండా కేంద్ర



ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు దారి మళ్ళిస్తున్నాయి..ముప్పై నెలలుగా జగిత్యాల్ ఎమ్మెల్యే రెన్యువల్ బీట్ కూడా పూర్తి చేయలేకపోయారు.తమిళనాడు సీ ఏం విజయ్ కు కేసీఆర్ ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం ఆదర్శం..కెసిఆర్ రెండు వందలు ఉన్న పెన్షన్ రెండు వేలకు పెంచారు.బీడీ పెన్షన్ దేశంలో ఎక్కడా లేదు.. కేవలం కేసీఆర్ ప్రవేశపెట్టారు..ముప్పయి నెలలుగా రేవంత్ రెడ్డి ఒక్కరికి కూడా బీడీల పెన్షన్ ఇవ్వలేదు..కాళేశ్వరం ప్రాజెక్ట్ లో కుంగిన పిల్లర్లు మరమతు చేయించలేదు.. తు మ్మ డి హెట్టి పై చేర్చిందేందుకురేవంత్ రెడ్డి కి అపాయింట్మెంట్ ఇవ్వడం లేదంటే సిగ్గు పడాలి...రెండేళ్లలో జగిత్యాల ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని సవాలు విసిరారు..ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు స్థలం కూడా కేటాయించలేకపోయారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ పాలస లో ఏర్పాటు చేయాలి..అందరూ కల్సి కట్టుగా, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ.. కరీంనగర్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలువకూడదు.తెలంగాణ పునర్నిర్మాణం కావాలంటే కెసిఆర్ ముఖ్యమంత్రి రావాలి..కేసీఆర్ రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలి.. నినాదం జగిత్యాల నుండి వచ్చింది..రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం అవశ్యకతను ప్రజలకు వివరించాలి..రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని నినదించారు.జూలై 7న కేటీఆర్ సమావేశానికి ఊరూరా తరలి వచ్చి విజయవంతం చేయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా తొలి మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ ... మాట్లాడుతూ..సర్ లో అర్హుల ఓట్లు తొలగించకుండా బూత్ లెవెల్ ఏజెంట్స్ సరి చూడాలి. ఓటర్లను కలిసే అవకాశం సద్వినియోగం చేసుకోవాలి.కాంగ్రెస్ బీజేపీ రెండు పార్టీలు తోడు దొంగలే ..పార్టీ కార్యాలయంలో న్యాయ సహాయం అందిస్తాం..బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి.సభ్యత్వ నమోదు కోసం యాప్ రూపొందించారు.. జగిత్యాల నుండి సభ్యత్వం రికార్డు స్థాయిలో చేయాలి..బీ ఆర్ ఎస్ లో జీవన్ రెడ్డి చేరికతో వెయ్యి ఏనుగుల బలం చేకూరింది.

## ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణకు ఘన సన్మానం....

**అర్జున్ సమాచారం :జూన్ 30 జగిత్యాల ప్రతినిధి :**



జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీఎస్పీ వెంకటరమణ గారి ఉద్యోగ విరమణ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వీకేబీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై వెంకటరమణ ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో వెంకటరమణ గారు ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది వెంకటరమణ గారితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను ప్రశంసించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఉద్యోగాల పేరిట వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు!


### బాధ్యులెవ్వరైనా ఉపేక్షించం : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి

**అర్జున్ సమాచారం । జూన్ 30 । జైపూర్ ప్రతినిధి:**

జైపూర్ ప్రాంతంలోని సింగరేణి ఉష్ణ విద్యుత్ కేంద్రం పరిధిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగ యువత నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి అత్యంత తీవ్రంగా పరిగణించారు. ఈ వ్యవహారంపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికి తీయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఉద్యోగాల పేరిట యువతను మోసం చేయడం అత్యంత దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు దోచుకోవడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో ఎంతటి అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, మధ్యవర్తులు ఉన్నా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఈ అంశంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి బాధ్యులను గుర్తించాలని, అవసరమైతే పోలీసుల ద్వారా ప్రత్యేక విచారణ నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అర్హత, నిబంధనల ఆధారంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులు ప్రభుత్వానికి సంబంధం లేని మోసగాళ్లుగా భావించాలని, అలాంటి వారి మాటలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేశారు.ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నగదు, బహుమతులు, ఇతర ప్రయోజనాలు కోరినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తుందని, దోషులు ఎవ్వరైనా చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు.నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి మరోసారి హెచ్చరించారు. అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసగాళ్లకు అవకాశం ఇవ్వవద్దని పిలుపునిచ్చారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA








## పవన్ కళ్యాణ్ 'ఓజీ 2'లో

# బుట్టబొమ్మనా? ..ఇక అమ్మడి దశ తిరిగినట్టే..!

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డేకు మరో భారీ అవకాశం దక్కిందనే వార్తలు సినీ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. గత కొంతకాలంగా సరైన విజయాలు లేక టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గిన ఈ స్టార్ హీరోయిన్, ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసిందని ఫిలింనగర్‌లో ప్రచారం జరుగుతోంది.తాజా సమాచారం ప్రకారం, పవన్ కళ్యాణ్ -- దర్శకుడు సుజిత్ కాంబినేషన్‌లో రూపొందనున్న 'ఓజీ 2' కోసం పూజా హెగ్డే పేరును పరిశీలిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. 'ఓజీ'కి కొనసాగింపుగా తెరకెక్కనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లో ఆమెను హీరోయిన్‌గా తీసుకునే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.వీశీజఱవంఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పవన్ కళ్యాణ్, పూజా హెగ్డే కాంబినేషన్ గతంలోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రానికి తొలుత పూజా హెగ్డే పేరే వినిపించింది. కానీ డేట్స్ సమస్యలు, ఇతర కారణాల వల్ల ఆ కాంబినేషన్ కార్యరూపం దాల్చలేదు. దీంతో అభిమానులు ఈ జోడీని తెరపై చూడాలనే ఆశతోనే మిగిలిపోయారు.ఇప్పుడు 'ఓజీ 2'లో నిజంగానే పూజా హెగ్డేకు అవకాశం లభిస్తే, అది ఆమె కెరీర్‌కు కీలక మలుపుగా మారే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల వరుస పరాజయాలతో టాలీవుడ్‌లో ఆమె జోరు కొంత తగ్గినా, పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న పవన్ కళ్యాణ్ సినిమా ఆమెకు బలమైన కమ్‌బ్యాక్‌ను ఇవ్వొచ్చని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# 'రాకా'లో విలన్‌గా రష్మిక ...




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'రాకా' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇటీవలే ఈ చిత్ర టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించగా, ఇప్పుడు హీరోయిన్ రష్మిక మందన్న పాత్రకు సంబంధించిన ప్రచారం మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మొదటి నుంచే 'రాకా' సైన్స్ ఫిక్షన్ ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతోందని, ఇందులో రష్మిక మందన్న పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆమె క్రూరమైన రక్తపిశాచి (వాంపైర్) తరహా నెగిటివ్ పాత్ర పోషిస్తున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.ఈ నేపథ్యంలో ప్రముఖ నిర్మాత లగడపాటి శ్రీధర్ చేసిన వ్యాఖ్యలు మరింత హాట్ టాపిక్‌గా మారాయి. రష్మిక పాత్రపై తనకు పూర్తి సమాచారం లేదని చెబుతూనే, ఒకవేళ ప్రచారంలో ఉన్నట్లుగా ఆమె డార్క్ షేడ్స్ ఉన్న ప్రతినాయక పాత్రలో నటిస్తుంటే అది ఆమె కెరీర్‌లోనే అతిపెద్ద ఛాలెంజ్‌గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.రష్మిక పాత్ర గురించి నాకు పూర్తి అవగాహన లేదు. కానీ ఆమె నిజంగానే ఇలాంటి నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేస్తుంటే, అది నటిగా ఆమెకు కొత్త మైలురాయిగా నిలుస్తుంది. ఇప్పటివరకు ప్రేక్షకులు ఆమెను గ్లామరస్, ఎమోషనల్ పాత్రల్లో ఎక్కువగా ఆదరించారు. ఈసారి పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపిస్తే ఆమె ఇమేజ్‌కు కొత్త కోణం జతకానుంది. దర్శకుడు అట్లీ ఆ పాత్రను ఎలా డిజైన్ చేశారో చూడాలి అని లగడపాటి శ్రీధర్ పేర్కొన్నారు.

# ఇరుముడి కట్టు.. శబరిమలై ఎక్కు..

రవితేజ కథానాయకుడిగా ఆధ్యాత్మిక, కుటుంబ భావోద్వేగాల కలబోతగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రేక్షకులు ఉత్సుకతతో ఎదురుచూస్తున్న 'ఇరుముడి కట్టు' అనే తొలి గీతాన్ని సోమవారం విడుదల చేశారు. ఈ పాటకు కళ్యాణ్‌చక్రవర్తితో కలిసి దర్శకుడు శివ నిర్వాణ సాహిత్యాన్నందించారు. జీవీ ప్రకాష్‌కుమార్ స్వరపరచిన ఈ పాటను అనంతు ఆలపించారు. 'మండలదీక్ష ముగిసింది, మాలకు అర్థం తెలిసింది. శబరికొండ పిలిచింది.. మణికంఠుని చేర పదమంది.. కట్టు కట్టు ఇరుముడి కట్టు, ఎక్కు ఎక్కు శబరిమలై ఎక్కు' అంటూ ఆద్యంతం భక్తి భావనలతో ఈ పాట సాగింది.





# ఆ తపన నీలో ఇంకా తగ్గలేదు

1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ పాలనాకాలంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా రూపొందుతున్న భారీ పానిండియా పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. విజయ్ దేవరకొండ టైటిల్‌రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయిక. రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీమూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. సోమవారం దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఒకటే ఆయుధం, ఒకటే ఆశయం.. ఎన్టీఆర్-త్రివిక్రమ్ డివైన్ మూవీ అనౌన్స్‌మెంట్

ఎన్టీఆర్ అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. గత ఏడాదిగా విస్తృతంగా ప్రచారంలో ఉన్న త్రివిక్రమ్-ఎన్టీఆర్ కాంబో మూవీపై సోమవారం అధికారిక ప్రకటన వెలువడింది. భారతీయ పురాణాల్లో విజయానికి, యుద్ధానికి ప్రతీకలా భావించే 'గాడ్ ఆఫ్ వార్' కార్తికేయుడి ఇతివృత్తం ప్రధానంగా కాల్పనిక అంశాలతో ఈ సినిమా రాబోతున్నదని ప్రచారం జరిగింది. తాజాగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో త్రిశూలం, కార్తికేయుడి ఆయుధమైన శూలం (శక్తివేల్) కనిపిస్తుండటం విశేషం. భారతీయ పురాణాల స్ఫూర్తితో దైవిక అంశాలతో ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నామని, లోతైన భావోద్వేగాలు, యుద్ధ ఘట్టాలతో ఈ సినిమా ప్రేక్షకులకు అపూర్వమైన అనుభూతినందిస్తుందని మేకర్స్ తెలిపారు.'ఒకటే ఆయుధం, ఒ కటే ఆశయం..ఒక దైవిక కార్యం కోసం..' అంటూ పోస్టర్‌పై రాసున్న క్యాప్షన్ చిత్ర కథను ప్రతిబింబిస్తున్నది. త్రివిక్రమ్-ఎన్టీఆర్ కలయికలో వచ్చిన 'అరవింద సమేత వీర రాఘవ' భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా సినిమాపై అందరిలో ఆసక్తినెలకొంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు, షూటింగ్ ప్రారంభ వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ పేర్కొన్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు), నందమూరి కళ్యాణ్‌రామ్ నిర్మించనున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్నందించనున్నారు.



# ఆదర్శంగా నిలిచిన నాగేపల్లి సర్పంచ్.. ప్రభుత్వ పాఠశాలలోనే తన పిల్లల ప్రవేశం



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 30:**

ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని మాటల్లోనే కాకుండా చేతల్లోనూ చాటుతూ నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవెన దివ్యసుధాకర్ యాదవ్ ఆదర్శంగా నిలిచారు. తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యపై తన నమ్మకాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్‌గా తాను చెప్పేది మాత్రమే కాదు, చేసి చూపించాలనే నమ్మకం తనదని అన్నారు. అందుకే తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రతి తల్లిదండ్రి విశ్వాసం పెంచుకోవాలని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తన కుటుంబం నుంచే ఈ మార్పుకు శ్రీకారం చుట్టిన నాగేపల్లి సర్పంచ్ చర్యను గ్రామస్థులు అభినందిస్తూ, ఇతర ప్రజాప్రతినిధులకు కూడా ఇది ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడుతున్నారు.

# సింగరేణి పరిరక్షణ సదస్సుకు హరీష్‌రావు రాక.. విజయవంతం చేయాలని పిలుపు

**అర్జున్ సమాచారం జూన్ 30 మంచిర్యాల ప్రతినిధి:**




మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గం: సింగరేణి పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న మహా సదస్సుకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారని కోటపల్లి మండల సామాజిక మాధ్యమాల బాధ్యుడు బాపు నాయక్ తెలిపారు. జూలై 1వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఈ సభ జరగనుంది. మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ సదస్సు నిర్వహించనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నాయకులు, మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి సింగరేణి విభాగాల కార్మికులు భారీ సంఖ్యలో హాజరుకానున్నట్లు తెలిపారు. సింగరేణి భవిష్యత్తుకు కీలకమైన ఈ సదస్సును విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని బాపు నాయక్ కోరారు.

# పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పన లక్ష్యం..



**అర్జున్ సమాచారం :జూన్ 30జగిత్యాల ప్రతినిధి :**

2027 లో జరిగే గోదావరి పుష్కరాలు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోరకు తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ప్రైవేట్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో గోదావరి తీరంలో మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఆలయాల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పనకు ఇప్పటికి ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఇందులో ధర్మపురి నియోజకవర్గానికి రూ. 117 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రొడ్డ బాపన్న

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 30: పెద్దపల్లి మండలం గౌరవ్‌పేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొమ్ము రాజమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రొడ్డ బాపన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



# మూడు దశాబ్దాల పోలీసు సేవలకు ఘన వీడ్కోలు





**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 30**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడు దశాబ్దాలకు పైగా ప్రజా సేవలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎస్ఐలు ఠాకూర్ సహదేవ్ సింగ్, మహమ్మద్ అహ్మదుల్లా, మేకల మహేందర్ రెడ్డి, ఏఎస్ఐలు బోయ శ్రీనివాస్, మహమ్మద్ అమానుల్లా, ఏఆర్ ఎస్ఐ పి. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ బొట్ల చేరాలులను అభినందించారు. అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం కేవలం ఉపాధి కాదని, ప్రజల భద్రత కోసం వ్యక్తిగత జీవితాన్ని సైతం త్యాగం చేస్తూ నిర్వర్తించే గొప్ప బాధ్యత అని అన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజల రక్షణ కోసం వారు అందించిన సేవలు పోలీసు శాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. విధి నిర్వహణలో సంపాదించిన గౌరవం, ప్రజల విశ్వాసం వారి జీవితంలో అత్యంత విలువైన సంపద అని కొనియాడారు. పదవీ విరమణ సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి ఆరంభమని పేర్కొంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ రమేష్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ గోపి, ఆర్ఐలు దామోదర్, శేఖర్, పెద్దన్న, రమేష్, సీపీఓ సూపరింటెండెంట్లు ఇంద్రసేనారెడ్డి, మనోజ్ కుమార్, సందీప్, సంధ్య, సీసీ హరీష్, ఆర్ఎస్ఐలు వెంకట్, సరిత, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల భద్రతకు షీ టీమ్ అండ

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 30**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని పరిరక్షించడమే షీ టీమ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వేధింపులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకుండా వెంటనే షీ టీమ్‌ను ఆశ్రయించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. సామాజిక మాధ్యమాలు, ఫోన్ కాల్స్, సందేశాలు లేదా ప్రత్యక్షంగా ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే అవసరమైనప్పుడు ధైర్యంగా "నో" చెప్పడం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇతరులను అనుసరించి చదువులు లేదా వృత్తులను ఎంచుకోవడం కంటే తమ ఆసక్తులు, ప్రతిభకు అనుగుణంగా ముందుకు సాగాలని అన్నారు. సమస్యలను చూసి భయపడకుండా ప్రశాంతంగా విశ్లేషించి, సరైన నిర్ణయాలు తీసుకుంటే ఏ సవాలునైనా అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ ఉషారాణి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనూష, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 30**

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ జన్మదిన వేడుకలను మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఎస్పీ బలోపేతానికి ఇబ్రాం శేఖర్ అందిస్తున్న సేవలను కొనియాడారు. బహుజన సిద్ధాంతాల వ్యాప్తి, పార్టీ విస్తరణ కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహాత్మా ఫూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కాన్షిరాం, మాయావతి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పుస్తకాల పంపిణీ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం, రోగులకు పండ్లు అందించడం, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి, జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు, మంథని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏట సంపత్, ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్, బీవీఎఫ్ కన్వీనర్ కొమ్ము రాజేష్, రామగిరి మండల అధ్యక్షుడు రేణుకుంట్ల మల్లేష్, సదానందం తదితర బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగి రామ్మోహన్‌రావుకు ఘన వీడ్కోలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 30**

మంథని ఆర్టీసీ బస్సు డిపోలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ)లో 35 సంవత్సరాల పాటు ఐటీఐ హెల్పర్‌గా సేవలందించి పదవీవిరమణ పొందిన ఇనగంటి రామ్మోహన్‌రావుకు మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని



రామ్మోహన్‌రావును శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, మూడు దశాబ్దాలకు పైగా అంకితభావంతో విధులు నిర్వహించిన రామ్మోహన్‌రావు సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. పదవీవిరమణ అనంతరం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామూర్తి, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క--కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు, అంబిర్ శ్రీను తదితరులు పాల్గొని రామ్మోహన్‌రావుకు పదవీవిరమణ శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.